

హాస్పిటలంతా పేషెంట్సుతో నిండివుంది.

డాక్టర్ రత్నమాల ఒక్కొక్కరినే పరీక్షచేసి పంపుతోంది.

మామూలు పరీక్షకే పది రూపాయలు. ఇంటి వద్ద ఫీజు చెల్లించిన వారిని లోనికి తీసుకువెళ్ళి మరికాస్త శ్రద్ధగా పరీక్ష చేస్తోంది. మామూలు వాళ్ళకు మందులు రాసిచ్చి పంపుతోంది.

అరగంట నుండి లైన్‌లో నిలబడిన కమలకు కాళ్ళు లాక్కుపోతున్నాయి. కళ్ళు తిరుగుతున్నాయి. అతి కష్టంమీద గోడనాసరా చేసుకుని నిలబడింది. మరో అరగంటకు కాని డాక్టరు ముందు నిలబడ టానికి వీలుకాలేదు.

రత్నమాల కమలను క్రిందినుండి మీదివరకు పరీక్షగా చూసి "ఏమిటి జబ్బు" అంది.

కమల ఒకసారి రత్నమాల ముఖంలోకి చూసి తల దించుకుని "..................." చెప్పింది.

డాక్టరు విని ఆశ్చర్యంగా చూసింది. "అయితే నన్నేం చెయ్యమంటావ్ ?" అన్నట్లుగా వుందా చూపు.

"దయచేసి నాకెలాగైనా ఈ భారాన్ని దించెయ్యండి డాక్టరుగారూ! మీకెంతయినా డబ్బు ఇచ్చుకుంటాను" అంది దీనంగా కమల.

అది విని రత్నమాల విలాసంగా నవ్వి "ప్రస్తుతం నేను చెయ్యగలిగిందేమీ లేదు. ఏదో రెండు, మూడు నెలలప్పుడైతే ఎబార్షన్ చెయ్యగలం కాని ఐదు మాసాలు నిండాక ఎలా వీలౌతుంది ? టానిక్ రాసిస్తాను వాడుకో" అంటూ రాసిచ్చింది.

అది విన్న కమల ఒక్కసారి అదిరిపడింది. "ఏమిటండీ మీరంటున్నది ? నాకు గర్భిణి కాదండి. కాదు. నాకసలు పెళ్ళేకాలేదు. దయచేసి నన్ను సరిగా పరీక్ష చెయ్యండి" అంటూ ప్రాధేయపడింది.

"పెళ్ళికాని నీలాంటి అమ్మాయిలంతా ఇలాగే చెప్తారు. ప్రస్తుతం నేను చెయ్యగలిగిందేమీ లేదు" విసుగ్గా అని మరో పేషెంటును చూడసాగింది రత్నమాల.

కమలకు ఏమనాలో తెలియటంలేదు. పది రూపాయలు ఫీజు చెల్లించి ఇంటికి వచ్చింది.

పక్కమీదవాలి భోరున ఏడ్చింది. భగవాన్ ఏమిటి ఈ పరీక్ష? ఎందుకు నన్నిలా శిక్షిస్తున్నావు? ఏం పాపం చేశానని నాకింతటి భారాన్ని అంట గట్టావు ? నా ఈ బరువును ఎవ్వరూ దించలేరు. నువ్వే నన్ను రక్షించాలంటూ భగవంతుడ్ని వేడుకుంది.

*   *   *

కమలకు నా అనేవాళ్ళెవరూ లేరు. తండ్రి చిన్నతనంలోనే పోయాడు. తల్లి నలుగురిళ్ళల్లో పనిచేసి ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివించింది. ట్రైనింగ్ పూర్తి కాకుండానే తల్లి కన్ను మూసింది. ఎంతో కష్టంమీద ట్రైనింగ్ పూర్తి చేసి గర్ల్సు స్కూల్లో టీచరుగా చేరింది.

ఆరు సంవత్సరాలనుండి ఉద్యోగం చేస్తోంది. పాతిక సంవత్సరాలు నిండినా పెళ్ళి కాలేదు. చేసుకోవాలని మనసులో వున్నా చేసుకునే వ్యక్తి ఎదురుపడక అలాగే వుండిపోయింది. జీవనోపాధి గడిచేందుకు ఉద్యోగం వుంది. భావితరాల పిల్లలను తీర్చిదిద్దుతూ రోజులు గడుపుతోంది.

వున్నట్లుండి ఆమెకీ ఉపద్రవం ఎదురయింది. మొదటి రెండు, మూడు నెలలూ ఆ విషయాన్ని గురించి అంతగా పట్టించుకోలేదు. కాని రాను రాను శరీరంలో ఏవో మార్పులు కనపడుతున్నాయి. తనలో కలిగిన ఈ మార్పులకు కమల చాలా బాధపడ సాగింది. మొదట ఎవరికైనా చెప్పాలనుకుంది. కాని చెప్తే పెళ్ళికాని తనపై ఎలాంటి అభాండాలు వేస్తారోనని భయపడి చెప్పలేకపోయింది. ఒక్కోరోజు గడిచినకొలది స్కూల్లో ఒకవిధమైన సంచలనం చెలరేగింది.

తోటి టీచర్లంతా పోటీపోటీగా మాట్లాడ్డం మొదలుపెట్టారు. అందరిలోకి సుందరి టీచర్ మరీను. "కమలకు గర్భిణిలా వుంది. చూడండి కడుపెలా ఎత్తుగా కనపడుతోందో" అని సుందరి అనగానే అందరూ కమలవంక చూసి తమలో తామే ముసిముసిగా నవ్వుకునేవారు.

"అయినా అదేం పనో నెల తప్పినా పెళ్ళి చేసుకోకపోవటం" అని మరొకతంటే —

"అసలు సంగతి తెలిసినాక వున్నాడో పత్తా లేకుండాపోయాడో" అని మరొకతనటం.

"అంత త్వరగా ఒదిలేసి పోతాడంటారా ?"

"పోకపోతే ఎందుకలా దిగులుగా వుంటుంది? మొత్తానికి ఏదో జరిగింది."

"ఇంతకీ అతనెవరో ? ఏం పని చేస్తాడో ? ఇంతవరకు ఎవరికీ తెలియకపోయే. ఎంతయినా నేలముచ్చు మొగంది. వ్యవహారం ఇంతవరకూ ఎంత గుట్టుగా నడిపింది ? ఎంత గుట్టుగా నడిపినా కడుపనేది ముందుకు వచ్చేదేకాని వెనక్కి పోయేదా ? కనమా కంటుంది. కన్నవాడి బాబును కట్టుకోమా కట్టుకుంటుంది."

ఇలా సాగేది వారిమధ్య సంభాషణ. కమల వున్నా లేదన్నట్లుగానే మాట్లాడుకునే వారి మాటలు విని కమల ఎంతగానో బాధపడేది. తన దురదృష్టాన్ని తనే తిట్టుకునేది. అప్పటివరకూ ఏదో కొద్దిగా మాట్లాడే టీచర్లంతా నమ్మి చేసినట్లు పూర్తిగా మాట్లాడ్డం మానేశారు.

ఇన్నాళ్ళుగా తన నడవడికను ఎరిగిన వాళ్ళు కూడా ఎంతో మలకనచేసి అభాండాలు వేస్తే తనేం

చెయ్యగలదు ? ఎలా ఓర్చుకోగలదు ? అందుకే ధైర్యంచేసి హాస్పిటల్‌కు వెళ్ళింది. కాని "దున్నపోతు ఈనిందంటే, దూడను కట్టెయ్య మన్నట్టుగా" డాక్టరైవుండి కూడ సరిగా పరీక్ష చెయ్యకుండా "గర్భిణి" అని తేల్చి చెప్పింది.

స్త్రీని స్త్రీయే గౌరవించటం తెలుసుకోలేక సర్వాధికారం, సమానత్వం ఇవ్వటంలేదని పురుషుల్ని దుయ్యబడుతున్నారు. అలాంటి మనుషులతో కమల విసిగివేసారిపోయింది. అందుకే బాగా ఆలోచించిన మీదట పట్నం వెళ్ళి పెద్దడాక్టరుకు చూపించు కోవాలనుకుంది. ఆ మరునాడే పట్నం బయలుదేరింది.

బస్సులో కూర్చున్నదేకాని ఆమె ఒళ్ళు ఆమెకే స్వాధీనంలో లేదు. జనం క్రిక్కిరిసివున్నారు. ఎక్స్‌ప్రెస్ కావటంతో బస్సు ఆఘ, మేఘాలమీద పరుగెడుతోంది. ఆ కుదుపులకు కమల ఒళ్ళంతా అదిరి విపరీతంగా బాధ కలుగుతోంది. పమిటచెంగు భుజాలనిండుగా కప్పుకుని సర్దుకుని కూర్చుంది. ధైర్యంగా వుండాలని విశ్వప్రయత్నం చేసింది. కాని ఆమె ప్రయత్నమంతా విఫలమైంది. శరీరమంతా సన్నగా ఒణుకుతూ స్వాధీనం తప్పుతోంది. ఈ బస్సు ఎంత త్వరగా గమ్యం చేరుకుంటుందా అని ఎదురుచూస్తోంది. బస్సు పట్నం చేరాలంటే మరో నాలుగు కిలోమీటర్లు పోవాలి. కమల తనను కాపాడమని మనసులోనే వేయి దేవుళ్ళకు మొక్కు కుంది. వేగంగా బస్సు పరుగెడుతూనే వుంది. గాలిలో తేలిపోతున్నట్లుగా వుంది. ఏం జరుగు తోందో తెలియటంలేదు. కళ్ళు మూతలుపడ్డాయి. పూర్తిగా స్పృహకోల్పోయి సీటుమీద ఒరిగిపోయింది.

కాసేపటికి బస్సు పట్నం బస్టాండ్‌లో ఆగింది. ప్రయాణీకులంతా ఆత్రుతగా దిగిపోయారు. డ్రయివరు బస్సును డిపోలో పెట్టేందుకై లోపలి కొచ్చాడు. సీటుమీద ఒరిగిన కమలను చూశాడు. "ఏమండీ మిమ్మల్నే బస్టాండ్ వచ్చేసింది" అన్నాడు. అప్పటికీ ఆమెలో చలనం లేకపోయేసరికి దగ్గరకు వెళ్ళి పట్టి అటు, ఇటు కుదిపిచూశాడు. అతనికేదో అనుమానం రాగా వెంటనే బస్సును స్టార్ట్‌చేసి ఆఘ మేఘాలమీద పరుగెత్తించి గవర్నమెంటు హాస్పిటల్ ముందుంచాడు.

నర్సులూ, వార్డుబాయ్‌లూ వచ్చి స్పృహలో లేని కమలను స్ట్రెచర్‌మీద పడుకోబెట్టి లోపలికి తీసుకువెళ్ళారు. డాక్టరువచ్చి కమలను పరీక్షచేసి చెయ్యవలసిన తతంగమంతా చేసేసరికి గంటన్నర పట్టింది.

అప్పటికే ఏడుగంటలైంది. వార్డునర్సు డ్రైవర్ రాజారావు దగ్గరకువచ్చి "చూడండి రాత్రిపూట మొగవాళ్ళుండటానికి వీల్లేదు. ఎవరైనా ఆడవాళ్ళుంటే పంపండి" అంది. అప్పటికే ఆ వార్డులో వున్నవాళ్ళంతా వీళ్ళిద్దరూ భార్యాభర్తలనుకున్నారు.

రాజారావుకు ఏమనాలో తెలియలేదు. ప్రక్క బెడ్‌మీదున్న మామ్మగారి నుద్దేశించి "ప్రస్తుతం ఆడవాళ్ళెవరూ లేరండి. మీరే కాస్త చూస్తుం డండి" అన్నాడు. ఆవిడ సరేనంది. నర్సుకు, వార్డ్

పశ్చిమ జర్మనీలో మంచుమీద కత్తుఎం విన్యాసాలు చేయడం తాజాగా వృద్ధిచెందిన క్రీడ.

తోడూ-నీడా

బాయ్‌కు కూడ జాగ్రత్తగా చూస్తుండమని చెప్పి వచ్చేశాడు.

ఎందుకో ఆ రాత్రి భోజనం చెయ్యాలనిపించ లేదు. హోటల్లో కాఫీ తాగివచ్చి డిపోలో పడుకున్నాడు. అతనికి కమల గుర్తుకువచ్చింది. ఆవిడకు స్పృహ వచ్చిందో లేదో ? ఎలా వుందో ఏమో ? పాపం ఎవరో అభాగ్యురాల్లా వుంది. తను చూడటం మరికాస్త ఆలస్యమైతే ఆమె ఏమైపోయేదో కదా ? భగవంతుడు ఆమెను చల్లగా చూడాలనుకుని కళ్ళు మూసుకున్నాడు.

మర్నాడు డ్యూటీకి వెళ్ళేది ఎనిమిదింటికి కావటంతో ఉదయం అయిదింటికే లేచి పాలు, బ్రెడ్ తీసుకుని హాస్పిటల్‌కు వెళ్ళాడు. అతను వెళ్ళేసరికి కమల నిర్జీవంగా పైకప్పుకేసి చూస్తోంది. ప్రక్క బెడ్ మీదున్న మామ్మగారు రాజారావును చూస్తూనే "రాత్రి రెండింటికి అమ్మాయి తెలివిలోకి వచ్చిం దయ్యా" అన్నది.

"అలాగా" అంటూ స్టూలును కాస్త దగ్గరగా జరుపుకుని కూర్చున్నాడు. వార్డులో అందరూ రాజారావునే చూస్తున్నారు. ఏం మాట్లాడాలో తెలియక కాసేపు మౌనంగా కూర్చున్నాడు.

కమల తల ప్రక్కకు తిప్పి రాజారావును చూసింది. రాజారావు కూడ కమలను చూడటంతో ఇరువురి చూపులూ కలుసుకున్నాయి.

"ఎలా వుందండి మీ ఒంట్లో" అన్నాడు.

కమల అతనికేసి మీరెవరన్నట్లు ప్రశ్నార్థకంగా చూసింది. అది గమనించిన రాజారావు "నా పేరు రాజారావు. బస్సు డ్రైవర్ని. నిన్న మిమ్మల్ని హాస్పిటల్లో చేర్చింది నేనే" అంటూ తనను తాను పరిచయం చేసుకున్నాడు.

"కాస్త తేలిగ్గానే వుంది. మీ మేలు ఈ జన్మలో మర్చిపోలేను." అంటూ రెండు చేతులెత్తి నమస్కరిం చింది. ఆమె స్వరం నూతిలోనుండి వచ్చినట్టుంది.

"చూడండి మీవాళ్ళు ఎక్కడ వున్నదీ చెప్తే టెలిగ్రామ్ ఇస్తాను" అన్నాడు. ఆ మాట విన్న కమల కన్నుల్లో నీరు నిండింది. "నేను అంతటి అదృష్టానికి నోచుకోలేదు. నాకు నా అనేవాళ్ళెవరూ లేరు. టీచర్ ఉద్యోగం చేసుకుంటూ ఏకాకిగా బ్రతుకుతున్నాను" అంది.

రాజారావు జాలిగా చూస్తూ "మిమ్మల్ని నొప్పించివుంటే క్షమించండి" అన్నాడు.

ఆమె లేదన్నట్లుగా చూసి రెండు చేతులూ జోడించింది.

"మీ పేరేమిటో చెప్తారా ?" అన్నాడు.

"కమల" అంది.

ఇంతలో నర్సువచ్చి కమలకు నడుం క్రింద మరో దిండువేసి కూర్చోపెట్టి ముఖం కడిగించింది. రాజారావు నుద్దేశించి "పాలు, బ్రెడ్ ఇవ్వండి" అంది నర్సు.

"చూడండి కమలగారూ నన్ను మీరు పరాయివాడిగా కాక మీ శ్రేయోభిలాషిగా భావించండి. సాటి మనిషిగా నా సహాయాన్ని స్వీకరించండి" అన్నాడు.

"కాదు నా పాలిట దైవంగా భావిస్తున్నాను" అంది తల దించుకుని కమల.

బ్రెడ్ తుంచి పాలల్లో ముంచి ఆమెకు తినిపించాడు. చెయ్యి తుడుచుకుంటూ "హోటల్ కుర్రాడికి చెప్తాను. వస్తాడు. మీకేది కావాలిస్తే అది తెప్పించుకోండి. అప్పటికీ నేనున్నాను. ధైర్యంగా వుండండి. డాక్టరును కలిసి అన్ని విషయాలూ తెలుసుకుంటాను" అన్నాడు.

కమల కృతజ్ఞతగా అతని వంకచూసి "నా కింద అయ్యే ఖర్చంతా మీరు బిల్లురాసి వుంచాలి" అంది. అతనలాగేనని తలవూపి వెళ్ళిపోయాడు.

ఆ మరునాడు వీలు చేసుకుని డాక్టరును కలిశాడు. డాక్టరు రోగం గురించి అన్ని విషయాలూ వివరంగా చెప్పాడు. "ఓవేరియన్ ట్యూమర్" అని తప్పక ఆపరేషన్ చెయ్యాలని, చాలా రక్తం పోయినందున ఆమె బాగా బలహీనంగా వుందని, రక్తం ఎక్కించినప్పటికీ ఆపరేషన్ టైమ్‌లో ఆమెలోని రక్తం సరిపోదని, బలమైన ఆహారం తీసుకుంటూ కదలకుండా బాగా రెస్టు తీసుకోవాలనీ, అప్పటివరకూ మందులవలన కాపాడగలనని రెండు వారాల తరువాత ఆపరేషన్ చేస్తానని" చెప్పాడు.

ఆ విషయాలన్నీ కమలకు చెప్పి మీరు శ్రద్ధగా బలమైన ఆహారం తీసుకుంటూ బాగా రెస్టు తీసుకోవాలని హెచ్చరించాడు. కమల అలాగేనని తలవూపి దిండు క్రింద నుండి నర్సుతో రాయించిన లీవు అప్లికేషన్ ఫారం తీసి సంతకం చేసి రాజారావు కిస్తూ "మీరు ఆ రూట్‌లో వెళ్ళినప్పుడు మా హెడ్‌మిస్ట్రెస్‌కు దీనిని అందజెయ్యండి" అంది. అతనలాగేనని దానిని మడిచి జేబులో వుంచుకున్నాడు.

బస్సును స్పీడుగాపోనిచ్చి చేరవలసిన దానికంటే పావుగంట ముందుగానే బస్టాండ్‌లో ఆపాడు. దగ్గరలోనే వున్న గర్ల్స్ స్కూల్‌కు వెళ్ళి నేరుగా హెడ్‌మిస్ట్రెస్ రూమ్‌లోకెళ్ళి "నమస్కారం" అన్నాడు.

తల వంచుకుని రాసుకుంటున్న హెడ్‌మిస్ట్రెస్

[41వ పేజీ చూడండి]

తోడూ-నీడా

[30వ పేజీ తరువాయి]

తలెత్తి రాజారావును చూసి "నమస్కారం. ఎవరు మీరు ? ఏం కావాలి ?" అన్నది.

అప్లికేషన్ ఫారం ఆమె కందిస్తూ "కమలా టీచర్ అనారోగ్యంవలన సీరియస్‌గా హాస్పిటల్లో వుంది. దయచేసి ఆమె లీవు త్వరగా మంజూరు చెయ్యవలసిందిగా మరి మరి చెప్పింది" అన్నాడు.

అటుగా వచ్చిన సుందరి టీచర్‌కు కమల అన్న మాట వినపడి హెడ్‌మిస్ట్రెస్ రూమ్‌లో కెళ్ళబోయి రాజారావును చూసి ఆశ్చర్యంతో అక్కడే ఆగిపోయింది.

అంతలోనే ఏదో అర్థమైనట్లు నవ్వుతూ ప్రక్క టీచర్లకు ఏదో సైగ చేసింది. వాళ్ళంతా సుందరి దగ్గరకు వచ్చారు.

అందమైన విగ్రహం, ఉంగరాల జుత్తు, చక్కటి పర్సనాల్టీతో అందంగా కాకీబట్టల్లో వున్న రాజారావును చూసి అందరూ ఆశ్చర్యంగా నోళ్ళు వెళ్ళబెట్టారు.

సుందరి గుమ్మం దాటి వెళ్తున్న రాజారావును చూసి కిసుక్కున నవ్వి "మన హీరో చాలా అందంగానే వున్నాడు. ఎంతయినా కమల అదృష్టవంతురాలే. మంచివాణ్ణే పట్టింది. ప్రొద్దుపోయి వచ్చి, ప్రొద్దున్నే లేచిపోయే బస్సు డ్రైవర్ కనుకనే మనం ఇన్నాళ్ళు ఎంత గాలించినా అంతుదొరకలేదు సుమా ?" అంది వెటకారంగా. పక్కనున్నవాళ్ళంతా పకపక నవ్వుతున్నారు. వారి సంభాషణ విన్న రాజారావు వాళ్ళకేసి కోపంగా చూసి వెళ్ళిపోయాడు.

కమలను హాస్పిటల్లో చేర్చి పది రోజులైంది. ఇప్పుడిప్పుడే కొద్దిగా కోలుకుంటోంది. ఈ పది రోజుల్లోను వారిద్దరిమధ్య స్నేహపూర్వకమైన గౌరవ మేర్పడింది.

బత్తాయిపళ్ళు ఒలిచి తొనలు తీసి ఆమె కందిస్తూ "ఓ నెల రోజులు సెలవు పెట్టాను" అన్నాడు.

"ఎందుకు మీరు సెలవు పెట్టటం ? అనవసరంగా మీకున్న సెలవు రోజులన్నీ నాకోసం వాడేస్తున్నారు. మళ్ళీ మీకు అవసరం వస్తే సెలవు దొరకటం కష్టమౌతుందేమో ?" అంది కమల.

"లేదు నా కింతకంటే సెలవు వుపయోగించుకునే అవసరం మరేదీ లేదు" అన్నాడు.

"అంటే" అంది అర్థంకాక. "అంటే ఏముందీ ? నాకూ్కడ ఎవరూ లేరు. నేనుకూడ మీలా ఏకాకినే" అన్నాడు. అతని స్వరం నుండి బరువుగా ఏదో బాధ ధ్వనిస్తోంది. "మీరు జీవితంలో ఏదో పెద్ద షాక్ తిన్నట్లుగా వుంది. అదేమిటో నేను తెల్సుకోవచ్చునా ?" అంది కమల.

"తప్పకుండాను."

* * *

"పార్వతి, నేను బావా, మరదళ్ళం. చిన్నప్పటి నుండి ప్రేమించుకున్నాం. పెద్దల ఆశీర్వాదంతో పెళ్ళి చేసుకున్నాము. హాయిగా ఆనందంగ రెండు సంవత్సరాలు గడిచాయి. ఆ తరువాత పార్వతికి గర్భిణి వచ్చింది.

గర్భిణి అని తెలిసినప్పటినుండి పార్వతిలో చలాకితనం మటుమాయమైంది. ప్రతి మాటలోను, కదలికలోను పిల్లలంటే అయిష్టత వ్యక్తం చేసేది. మొదట్లో నేను పార్వతిని గురించి అంతగా పట్టించుకోలేదు. నాకు పిల్లలంటే మహాప్రాణం. ఎంత త్వరగా మా ఇంట్లో బూరెబుగ్గల బాబు వెలుస్తాడా అని ఎదురుచూస్తున్నాను.

ఓ రోజు చల్లని వెన్నెల్లో తలనిండా మల్లెలతో నా సన్నిధిలో వున్న పార్వతి "బావా" అంది గోముగా. మల్లెల సౌరభాన్ని ఆస్వాదిస్తూ ఏదో లోకాల్లో విహరిస్తున్న నేను "ఏమిటి ?" అన్నాను మత్తుగా. "ఇప్పటినుండి మనకు పిల్లలెందుకు బావా ? పక్కింటి సరళ ఇద్దరు పిల్లల తరువాత వెంటనే గర్భిణి వచ్చిందని ఎబార్షన్ చేయించుకుంది. నేను కూడ ..." అని అర్ధోక్తిలోనే ఆగిపోయింది.

అప్పటివరకు సంతోషంగావున్న నాకు చెప్పరాని కోపం వచ్చింది. "పారూ" అన్నాను కోపంగా. నేనలా అనేసరికి పార్వతి హడిలిపోయింది. "అలా అనకు పార్వతీ ఇంకెప్పుడూ అలా అనకు" అన్నాన ఆవేశంగా.

కొన్ని క్షణాలు ఇరువురి మధ్య మౌనంగా గడిచాయి. పార్వతిని అనునయించే ధోరణిలో నేనే అన్నాను – "పారూ మన అమ్మా, నాన్నలు కూడ ఇలాగే ఇప్పటినుండి పిల్లలొద్దు అనుకుంటే మనం పుట్టేవాళ్ళమేకాదు. మాతృత్వం అనేది స్త్రీకి వరం. అదిలేని అభాగ్యులు కనిపించిన ప్రతిచెట్టుకు, పుట్టకు మొక్కుతూ ఎంతగానో దైవాన్ని వేడుకుంటూ విలపిస్తారు. అలాంటిది భగవంతుని దయవలన మన ఇరువురి ప్రేమకు ప్రతిరూపంగా బాబు పుట్టబోతూంటే నువ్వు ఎందుకిలా పిచ్చి, పిచ్చి ఆలోచనలతో మనసు పాడు చేసుకుంటావు ? నీకు తెల్సుగా నాకు పిల్లలంటే ఎంత ప్రాణమో ?" అన్నాను. పార్వతి మౌనంగా వుండిపోయింది.

రోజులు గడుస్తున్నాయి. పార్వతి పుట్టింటి వారు ఘనంగా శీమంతం జరిపించారు. పార్వతికి తోడుగా వుంటుందని మా అమ్మను పిలిపించాను. పార్వతికి ఎనిమిదవనెల వచ్చింది. అసలే తెల్లటి మనిషి మరికాస్త తెల్లగా మిసమిసలాడుతూవుంది. ముఖంలో కొత్తఅందం, కళ్ళలో వింత కాంతి, నిండయిన విగ్రహంతో భారంగా అడుగులేస్తూ ఇంట్లో తిరుగుతున్న పార్వతిని రెప్పవాల్చకుండా చూసేవాడిని.

ఆ రోజు డ్యూటీనుండి వచ్చి భోజనం చేసి పడుకున్నాను. ఒంటిగంట ప్రాంతంలో పార్వతి కడుపులో ఏదో బాధగా వుందని లేచి కూర్చుంది. అరగంటకల్లా ఆ బాధ విపరీతం అయ్యింది.

వెంటనే డాక్టరు దగ్గరకువెళ్ళాను. డాక్టరుతో తిరిగొచ్చేసరికి పార్వతి స్పృహతప్పి రక్తపుమడుగులో వుంది. మా అమ్మ దేవుళ్ళకు దణ్ణాలు పెడుతూ గొల్లుమని ఏడుస్తోంది. డాక్టరు చూసి అర్జెంటుగా ఆపరేషన్ చెయ్యాలన్నాడు.

ఆపరేషన్ చేసి తల్లినీ, బిడ్డనూ వేరుచేశారు. కాని పార్వతి ప్రాణం అనంతవాయువుల్లో కలిసి పోయింది. పుట్టిన బిడ్డ ఓ గంట వుండి తల్లిని చేరుకున్నాడు.

కాలగతిలో ఆరు సంవత్సరాలు గడిచాయి. పిల్లలు కావాలన్న మొండి కోరికతో పార్వతిని పోగొట్టుకున్నానేమో ? అనే బాధ మాత్రం మనసులో మిగిలిపోయింది." అన్నాడు రాజారావు భారంగా నిట్టూర్చుతూ.

అంతా విన్న కమల నీరునిండిన కళ్ళను తుడుచుకుంటూ "విధికొందరి జీవితాలతో ఎందుకో చెలగాటమాడుతుంది. దానిని తప్పించుకునే శక్తి మానవునికి లేదేమో ?" అంటూ చిన్ననాటినుండి ఎవరి ప్రేమనూ నోచుకోని తను ఎన్ని కష్టాలు పడిందీ, ఉద్యోగం దొరికి ఏదో తన మానాన తను బ్రతుకుతుంటే విధివశాత్తు ఈ రోగం రావడం, తోటి టీచర్లంతా తనను ఎంతో నీచంగా మాట్లాడటం, ఎన్నివిధాలో అవమానాలు పొందుతూ బ్రతకటం, తనలోని వ్యధనంతా అతనికి వినిపించింది.

ఒకరి గతాన్ని ఒకరు తెలుసుకున్నాక ఇరువురి మనసులు తేలికయినవి.

ఇన్నాళ్ళు ఎండమావిలా గడిపిన కమల

'ఉత్తరాలు' శీర్షికకి పంపేవారికి మనవి

- ★ ఉత్తరాలు క్లుప్తంగా స్పష్టంగా వ్రాయాలి.
- ★ చివర పేరు రాయాలి. సంతకం పెట్టినా దాని క్రింది మీరు అచ్చులో పడాలనుకున్న పేరు తెలుగు లిపిలో ఉండాలి.
- ★ కథలమీదా, సీరియలు కథలమీదా మొదలైన వాటిమీదా పంపే విమర్శలు — ప్రశంసలు కూడా 'కథ'లు రాసేవారికి, ఆ కథలను తిరిగి అవసరమైతే వెనక్కి పోయి పాత సంచికలలో చదివేవారికి ఉపయుక్తంగా ఉండేలా చూడమని మనవి.
- ★ 'ఉత్తరం' తోటి పాఠకులందరూ ఆసక్తిగా చదువుకొనేదై వుండాలి. కేవలం ముఖచిత్రం 'హైలైట్' సీరియల్ 'ఎక్సలెంట్' కార్టూన్‌లు 'సుపర్బ్' అని గాకుండా అది ఏ ముఖ చిత్రమో, ఏ పేజీకార్టూనో, ఆ సీరియల్ హైటిలేమిటో వ్రాయడం అవసరం.
- ★ 'కాపీ కథ' కాపీ కార్టూన్ అని రాసేవారు — సదరు కాపీ దేన్నుంచి జరిగిందో దాని వివరం వీలైతే ఒక కాపీ పంపితే ఎంతైనా మేలు.
- ★ ఉత్తరాలు తిప్పి పంపడం — రాసిందంతా వెయ్యడం సాధ్యం కాదు.
- ★ ఉత్తరాల శీర్షికను కూడా అందరూ చదివే పేజీగా చేయడానికి మా పాఠకులు దోహదించాలని మనవి.

— సం.

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వింపేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవదని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతవేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

— సం॥

తోడూ-నీడా

మనసుకు రాజారావు అనునయ వాక్యాలు చల్లని చిరుజల్లులు కురిసినట్లు ఆనందం కలిగింది. ఆ ఆనందం పట్టలేక అంతరాంతరాళ్ళలోనుండి దుఃఖం పొంగిపొరలింది. రాజారావు ఎంత వారించినా ఆమె ఆ దుఃఖానికి ఆనకట్ట వెయ్యలేకపోయింది. ఆ బాధకు మళ్ళీ వెంటనే స్పృహ కోల్పోయింది.

డాక్టరు వచ్చి చూసి వెంటనే ఆపరేషన్‌కు అన్నీ సిద్ధం చేశారు. డాక్టరు చెప్పిన ప్రకారం మరో వారం రోజులకుగాని ఆపరేషన్ చేసేవారు కాదు. అనుకోకుండా ఈ సంఘటన జరిగింది.

రాజారావుకు మనసు మనసులో లేదు ఆపరేషన్ థియేటర్ ముందు పిచ్చివాడిలా అటు, ఇటు తిరుగుతున్నాడు. అతని కళ్ళకు పదే పదే పార్వతి కనపడుతోంది. ఆ రోజుకూడ ఇలాగే థియేటర్ ముందు కూర్చున్నాడు. డాక్టరు వచ్చి "సారీ మిష్టర్. నేను చెయ్యవలసిందంతా చేశాను. దైవం అనుకూలించలేదు. ఆమె దిగంతాలకు వెళ్ళిపోయింది." డాక్టరు మాటలు చెవిలో గింగురుమంటున్నాయి.

"సారూ" అన్నాడు ఆవేశంగా.

ఇంతలో ఆపరేషన్ థియేటర్ నుండి డాక్టర్ వచ్చాడు. ఆత్రుతగా అడగాలనుకున్నాడు. కాని అతని నోరు భయంతో విడివడలేదు. ప్రశ్నార్థకంగా ఆయన ముఖంలోకి చూశాడు. డాక్టరు చిరునవ్వుతో "ఆపరేషన్ సక్సెస్" అన్నాడు.

రాజారావు ఆ మాటను నమ్మలేకపోయాడు. పరుగున కమల దగ్గరకు వెళ్ళాడు. ఆమెకు ఇంకా స్పృహ రాలేదు. పట్టలేని ఆనందంతో ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని హృదయానికి హత్తుకున్నాడు. తన పార్వతే మళ్ళీ తనకీ రూపంలో బ్రతికి వచ్చిందనుకున్నాడు. పదిహేను రోజులు గడిచాయి. ఈ పదిహేను రోజులూ ఆమెను కంటికి రెప్పలా కాపాడాడు.

ఆ రోజు కమలను డిశ్చార్జ్ చేస్తున్నారు. ప్రయాణాని కన్నీ సిద్ధం చేశాడు. ఆమె దగ్గరగా కూర్చుని ఆమె కళ్ళల్లోకి చూశాడు రాజారావు.

అతని చూపులను తట్టుకోలేని కమల సిగ్గుపడుతూ తల వంచుకుంది. అతనేదో చెప్పాలని సంశయిస్తున్నట్లు పసిగట్టి "ఏమిటలా చూస్తున్నారు?" అంది.

"మీ కళ్ళల్లో నా పార్వతిని వెతుక్కుంటున్నాను. మీరు అంగీకరిస్తే ఆ స్థానాన్ని మీకిచ్చి నా జీవితంలోకి ఆహ్వానిస్తాను", అన్నాడు.

అది విన్న కమల ఆశ్చర్యంగా "మీరు పొరపడుతున్నారు. స్త్రీకి మాతృత్వం అనేది ఒక వరం. ఈ జన్మకు నాకా అర్హత లేదు" అంది.

రాజారావు ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని "అన్నీతెలిసే నేనీ నిర్ణయం తీసుకున్నాను. జీవితంలో మీకో నీడ కావాలి. నాకో తోడు కావాలి. ఇరువురమూ ఏకాకులమే. ఒకరికొకరం కలిసి తోడూ, నీడగా జీవించుదాం." ఏమంటారు? అన్నాడు.

కమల ఆలోచిస్తోంది. కాని ఆమెలోని మరో కమల ఆలోచించనివ్వటంలేదు — "ఏం ఇన్నాళ్ళు ఇలాంటి అవకాశం రాలేదు కనుక వూరుకున్నావు. ఇప్పుడు వచ్చింది. దాన్ని సద్వినియోగం చేసుకో. ఎన్నాళ్ళిలా ఒంటరిగా బ్రతుకుతావు? నీడ లేని ఆడదానికి ఈ సంఘంలో స్థానం లేదు. నీకో చల్లని నీడ కావాలి. నిండు మనసుతో అతను నీకు నీడ ఇస్తానంటున్నాడు. కాదనకు. ఆలస్యం చెయ్యకు. ఊఁ త్వరగా ఒప్పేసుకో" అంటూ ఆమెను హెచ్చరించింది.

ధైర్యం తెచ్చుకున్న కమల రాజారావు చేతిలో తన చేతిని చూసుకుని సిగ్గుపడుతూ "మీ ఇష్టమే నా ఇష్టం" అంది. ఆ మాట విన్న రాజారావు మనసు ఆనందంతో పరవళ్ళు తొక్కింది.

"ప్లాట్ ఫారమ్ ప్లాట్"

ప్లాటు కోసం
ప్లాట్‌ఫారంపై
తిరిగే నాకు
పావర్టీ లోకం
పాట్లుకన్పించాయి.
ఒకవైపు నీతి
తప్పిన చేతులు
వాతలుపెట్టే
నరజాతులు
ఇద్దరు చొక్కాం
భజన పరులు
కుదార్తులకు
ఏవో శుష్కని
నాదాలిస్తున్నారు.
మధ్యలో వేడి
వేడి 'టీ' కాఫీలు
అంటూ అరుపులతో
జనం చెవుల
తుప్పను వదలిస్తున్నారు.
విద్యుత్ రైళ్ల
కూతలు స్నేహితుల
కోతలకు అడ్డు
గోడలయి వారి
ఒడలు గగుర్పాటుతో
పులకరించేటట్లు
చేస్తున్నాయి. సినిమా
తారల స్లైయిడ్లు
ఫోటోలు సినిమా
కెళ్లడాన్కి యువతరాన్ని
పొట్లు పడమంటున్నాయి.
ప్లాటు సంగతి మరచి
ప్లేటు ఫిరాయించిన్నేను
లేటుగా ఇంటికి చేరితే
ఇంట్లో చీవాట్లెదురయ్యాయి!

— చివుకుల రామేశ్వర్